# 4వ జాతీయ వాటర్ అవార్డులకు ధరఖాస్తు చేసుకునే గడువు అక్టోబరు 15వరకు పెంపు

అమరావతి,13 అక్టోబరు:4వ జాతీయ వాటర్ అవార్డులకు ధరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 15వ తేదీ వరకూ పొడిగించినట్టు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు చెందిన డిపార్టుమెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్,రివర్ డెవల్మెంట్ అండ్ గంగా రిజువనేషన్ విభాగం అండర్ సెక్రటరీ తెలియజేశారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ తెలియజేశారు.ఈఅవార్డులకు ధరఖాస్తు చేసుకునేందుకు గతంలో సెప్టెంబరు 30వతేదీ వరకూ ఇచ్చిన గడవును ఈనెల 15వ తేదీ వరకూ పొడిగించినట్టు జలశక్తి శాఖ తెలియజేసిందని ఆయన తెలిపారు.ఈ 4వ జాతీయ వాటర్ అవార్డులకు ధరఖాస్తులను ఆన్లైన్ ద్వారా రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా (www.awards.gov.in) మాత్రమే ధరఖాస్తు చేయాల్సి ఉంటుందని సిఎస్ డా.సమీర్ శర్మ స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా నానాటికీ పెరుగుతున్న పట్టణీకరణ,పారిశ్రామికీకరణ,సాగునీటి విస్తరణ వల్ల నీటి వనరులపై పెరుగుతున్న ఒత్తిడుల నేపధ్యంలో రోజురోజుకు తరిగి పోతున్న ఉపరితల జలవనరులతో పాటు భూగర్భ జలలాను సంరక్షించుకుని సక్రమంగా నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సిఎస్.డా.సమీర్ శర్మ పేర్కొన్నారు.అందుకే నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందు అందుకు విశేష కృషి చేసిన వ్యక్తులు,సంస్థలను మరింత ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈఅవార్డులను అందిస్తోందని సిఎస్. డా.సమీర్ శర్మ పేర్కొన్నారు.

మొత్తం 11 కేటగిరీల్లో ఈజాతీయ వాటర్ అవార్డులను ఇవ్వనుందని సిఎస్ తెలిపారు. అవి ఉత్తమ రాష్ట్రం,ఉత్తమ జిల్లా,ఉత్తమ గ్రామ పంచాయితి,ఉత్తమ అర్బన్ లోకల్ బాడీ,ఉత్తమ మీడియా,ఉత్తమ స్కూల్, ఉత్తమ ఇనిస్టిట్యూషన్ ఫర్ క్యాంపస్ యూసేజ్,ఉత్తమ ఇండస్ట్రీ,

ఉత్తమ ఎన్జిఓ,ఉత్తమ వాటర్ యూజర్ అసోసియేషన్ మరియు ఉత్తమ ఇండస్ట్రీ ఫర్ సిఎస్ఆర్ యాక్టివిటీస్ కేటగిరీల్లో ఈ4వ జాతీయ వాటర్ అవార్డులను అందిచనున్నారని సిఎస్ పేర్కొన్నారు.ఉత్తమ రాష్ట్రం,ఉత్తమ జిల్లాలకు మూడేసి అవార్డులతో పాటు సైటేషన్ తోకూడిన ట్రోఫీని అందించనున్నారని తెలిపారు.మిగతా కేటగిరీలకు సంబంధించి ప్రతి కేటగిరీలో మూడు అవార్డులను నగదు పురస్కారాలను అందివనున్నారని తెలిపారు.అవి ప్రధమ బహుమతికి 2లక్షల రూ.లు,ద్వితీయ బహుమతికి లక్షా 50వేల రూ.లను,తృతీయ బహుమతికి లక్ష రూ.ల నగదు ప్రోత్సాహకంతో పాటు సైటేషన్ తో కూడిన ట్రోఫీని అందించనున్నారని సిఎస్.డా.సమీర్ శర్మ పేర్కొన్నారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)